కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ధాన్యం కొనుగోళ్లపై వీసీ సమావేశానికి హాజరు

కలెక్టరేట్, నవంబర్ 2: జిల్లాలో ఇప్పటివరకు 175కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, నేడు మరో 73 కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్ హన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి వీసీకి హాజరై కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలని సమాచారం అందించామన్నారు. జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లకు గానూ అపీరియల్ పార్క్ వద్ద స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలో ప్రారంభించని 73 కేంద్రాలను సాయంత్రంలోగా ప్రారంభించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, డీఎం సివిల్ సప్లై రజిత, డీసీఎస్ ఓ వసంతలక్ష్మి, డీసీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్ : పాఠశాల తనిఖీ చేస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2 : విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పెద్దూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)నీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు కొనసాగుతుండగా, తరగతి గదుల్లోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంగ్లిష్, మ్యాథ్స్, సైన్స్ సోషల్ తదితర అంశాలపై పట్టు సాధించేలా ప్రతి రోజూ చదివించడం, రాయించడం చేయాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పావనికి సూచించారు.

పోరుబాటను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2 : మాజీ సర్పంచ్‌ల జేఏసీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సర్పంచ్‌ల కోసం పోరాడిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం కనీసం స్పందించడంలేదని విమర్శించారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించనున్న చలో హైదరాబాద్ సర్పంచ్‌ల పోరుబాటలో మాజీ సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి అంజయ్య, రమేశ్, వంశీకృష్ణ, నర్సయ్య, లక్ష్మణ్, నారాయణ, సుమతి పాల్గొన్నారు.

రేషన్ సరుకులు అందించాలి

- అదనపు కలెక్టర్ భీమ్యానాయక్
- రేషన్ దుకాణం తనిఖీ..

కలెక్టరేట్, నవంబర్ 2: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ భీమ్యానాయక్ సూచించారు. శనివారం ఆయన సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని ఒకటో వార్డులో గల రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సరుకులు పంపి ణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. దుకా ణంలో నిల్వ ఉన్న సరుకులు, రిజిస్టర్లను తని ఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ప్రతి కుటుంబం లిస్టింగ్ తప్పనిసరి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ప్రతి కుటుంబం లిస్టింగ్ తప్పనిసరిగా చేయాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ప్రత్యేక అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సీపీవో శ్రీనివాసాచారి, ఎస్డీసీ రాధాభాయ్, డీఆర్డీవో శేషాద్రి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ : రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న భీమ్యానాయక్

కోనరావుపేట: మండలంలోని కొలనూర్, ధర్మారం గ్రామాల్లో ఇంటింటా నిర్వహిస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ భీమ్యానాయక్ పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఆర్డీవో రాజేశ్వర్, అధికారులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో ఆకాశదీపం

గండదీపంపై వెలగులు జిమ్ముతున్న ఆకాశదీపం

వేములవాడ టౌన్, నవంబర్ 2: రాజన్న ఆలయం లో కార్తీకమాసం మొదటి రోజు సందర్భంగా అర్చకులు కార్తీక దీపాన్ని వెలిగించి, ప్రదోషకాలంలో గండదీపంపై ఉంచారు. మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించడం కోసం ఈ దీపం వెలిగిస్తారని ఆలయ ప్రధానార్చకుడు రాజేశ్వరశర్మ తెలిపారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, స్థానాచార్యులు భీమాశంకర్, శరత్, ఆలయ పర్యవేక్షకుడు నర్సయ్య ఉన్నారు.

ఘనంగా గోపూజ..

పట్టణంలోని శ్రీరాజేశ్వర చారిటబుల్‌లో ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఘనంగా గోపూజ, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టస్ట్ అధ్యక్షుడు హరిబాబు, భక్తులు పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న స్టేట్ కమిషనర్

వేములవాడ టౌన్, నవంబర్ 2 : వేములవాడ రాజన్నను స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్‌రైట్స్ చైర్మన్ శ్రీనివాసరావు కుటుంబసమేతంగా కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు వారికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ పీఆర్వో ఎడ్ల శివ, తహసీల్దార్ మహేశ్‌కుమార్, పట్టణ సీఐ వీరప్రసాద్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తపల్లి విద్యార్థులు

గంభీరావుపేట, నవంబర్ 2 : మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఉషు పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం వెంకటరామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-17 ఉషు క్రీడా పోటీల్లో పాఠశాల నుంచి 9వ తరగతికి చెందిన పార్థసారథి, శ్రీరామ్, శ్రీకృష్ణ, లక్ష్మీసందీప్, అభిషేక్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు.

వెల్జీపురం మీదుగా కరీంనగర్‌కు బస్సు ప్రారంభం

ఇల్లంతకుంట, నవంబర్ 2 : మండలంలోని వెల్జీపూర్ మీదుగా కరీంనగర్, ఇల్లంతకుంటకు ఆర్టీసీ బస్సు శనివారం ప్రారంభంకాగా, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం కల్పించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణను గ్రామస్తులు అడుగగా ఆయన వెంటనే స్పందించి, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఇల్లంతకుంట నుంచి వెల్జీపూర్ మీదుగా కరీంనగర్ వెళ్లడానికి ఈ బస్సును ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యేకు, ఆర్టీసీ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రుద్రంగిలో ప్రధాన రహదారి వెంబడి కమ్ముకున్న పొగమంచు

రుద్రంగిని కమ్మేసిన పొగమంచు

రుద్రంగి, నవంబర్ 2: మండల కేంద్రంలో శనివారం ఉదయం దట్టమైన పొగమంచుతో కమ్మేసింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారి గూండా వెళ్తున్న వాహనదారులు, పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడ్డారు. కొందరు వాహనదారులు రోడ్డు పక్కన వాహనాలను నిలుపుకొని మంచు తగ్గాక వెళ్లారు.

పండుగ వాతావరణంలో కులగణన చేయాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2 : ప్రతి ఒక్కరూ పండుగ వాతావరణంలో కులగణనలో పాల్గొని సహకరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమగ్ర కులగణన ఇంటింటి సర్వే అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుందన్నారు. మూడు నెలల్లో హైకోర్టుకు కులగణన నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కటకం మృత్యుంజయం, చొప్పదండి ప్రకాశ్, సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ యువకుడికి యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫెలోషిప్ అవార్డు

గంజి మహిపాల్ రెడ్డి

వేములవాడ, నవంబర్ 2 : పట్టణానికి చెందిన యువ శాస్త్రవేత్త గంజి మహిపాల్ రెడ్డికి యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫెలోషిప్ 2024 అవార్డు లభించింది. బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న గంజి మహిపాల్ రెడ్డిని హాంకాంగ్‌లోని ఏషియన్ యంగ్ సైంటిస్ట్ ఫెలోషిప్, హాంకాంగ్ అకాడమీ ఆఫ్ సైన్స్, దీ యూనివర్సిటీ ఆఫ్ హాంకాంగ్ సంస్థలు సంయుక్తంగా హాంకాంగ్ నగరంలో ఫ్యూచర్ సైన్స్ ఫ్రైజ్ వీక్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్షిక కాన్ఫరెన్స్‌లో యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫెలోషిప్ 2024 అవార్డును నిర్వాహకులు ప్రదానం చేశారు. గంజి మహిపాల్ రెడ్డికి ప్రతిష్టాత్మకమైన యువ సైంటిస్ట్ ఫెలోషిప్ అవార్డు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నలుగురిపై కేసు నమోదు

వీర్నపల్లి, నవంబర్ 2 : యువకుడిపై దాడి చేసి, గాయపర్చిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ అధికారి లచ్చయ్య శనివారం తెలిపారు. మండలంలోని జవహర్‌నాయక్‌తండాకు చెందిన అజ్మీరా తరుణ్ అనే యువకుడు వరికోత యంత్రం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన అజ్మీరా సాగర్‌తో గతంలో పలు విషయాల్లో విభేదాలు ఉన్నాయి.. దాన్ని దృష్టిలో ఉంచుకొని అతడి మిత్రులు దేవేందర్, రవి, శ్రీహరితో కలిసి వరికోతయంత్రం నడుపుతున్న తరుణ్‌పై దాడి చేశారు. దీంతో తరుణ్‌ను స్థానికులు దవాఖానకు తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో వివరించారు.

సర్వేపై అవగాహన

ఇల్లంతకుంట, నవంబర్ 2 : మండల కేంద్రంలో సర్వేపై అధికారులు శనివారం ఇంటింటా తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబాద్ నవంబర్ 2 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గడువులోపు తప్పులు లేకుండా పూర్తి చేయాలని తహసీల్దార్ సురేశ్ ఎన్యూమరేటర్లను ఆదేశించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

మహిళల రక్షణకు షీటీం సేవలు

ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, నవంబర్ 2 : జిల్లాలోని మహిళల రక్షణ కోసం షీటీం సేవలు అందిస్తుందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం షీటీం సిబ్బందికి ప్రశంసా ప్రతాలు అందజేసి, మాట్లాడారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. మహిళలు, చిన్నపిల్లల సంరక్షణ కోసం జిల్లా పోలీస్‌శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టందని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా ఫోన్ నంబర్ 87126-56425నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. షీటీం సిబ్బంది ప్రమీల, వీరయ్య, ప్రియాంక, రవలి పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్కులో కార్మికుల జీవితాలతో చెలగాటం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2: టెక్స్‌టైల్ పార్కులో కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని సీఐటీయూ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి టెక్స్ టైల్ పార్కులో పూర్తి స్థాయిలో పరిశ్రమలను ప్రారంభించి నిరంతరం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్‌టైల్ పార్కు గేటు ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేశ్, టెక్స్ టైల్ పార్క్ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శంకర్ , ఆడెపు శుభ శేఖర్, దూస రాజమల్లు , ఆడేపు రవి, సంపత్ , శ్రీనివాస్ , అశోక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2 : సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం టీజీఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ గంగాధర్‌ను కరీంనగర్‌లోని కార్యాలయంలో యూనైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సబ్ డివిజన్ పరిధిలో సబ్ స్టేషన్‌కు ఒక వాచ్‌మెన్‌ను నియమించాలని, ప్రతి సబ్‌స్టేషన్‌లో నలుగురు ఆపరేటర్లను ఇవ్వాలని, మౌలిక వసతులు, తదితర డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు అనీల్ కుమార్ తదితరులున్నారు.

పరిసరాల శుభ్రతపై కళాజాతా

ముస్తాబాద్, నవంబర్ 2 : పరిసరాల శుభ్రతపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన మండలంలోని అవునూర్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్‌రెడ్డి కళా బృందంతో కళా ప్రదర్శన ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం గ్రామ ముఖ్య కూడళ్లలో పరిసరాల శుభ్రంపై అవగాహన కల్పించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వీర్నపల్లి, నవంబర్ 2: మండలంలోని బాబాయిచెరువుతండా, బావుసింగ్ నాయక్‌తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని తెలిపారు. నేతలు సంతోష్‌నాయక్, రమేశ్, నరేశ్, రైతులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఓరుగంటి పరామర్శ

ఇల్లంతకుంట, నవంబర్ 2 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను శనివారం రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ శనివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన దుర్గెట్టి బాలవ్వ, ఎండీ నయీమా, వంతడుపుల గ్రామానికి చెందిన నల్లగొండ చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయనతో పాటు నాయకులు చంద్రమౌళి, రాజశేఖర్, బాలయ్య, బాలకిషన్ రావు, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, నారాయణ, అంజయ్య, దాసు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 1 : అకాల వర్షాలతో ధాన్యం కల్లాలోని వడ్లు మొలకలొస్తున్న తీరును పరిశీలించిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాగట్లపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులైనా కొనుగోళ్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, నాయకులు పిల్లి కిషన్, రాము, సతీశ్ ఉన్నారు.

ప్రభుత్వం చర్చలు తీసుకోవాలి

వేములవాడ రూరల్, నవంబర్ 2 : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ఇప్పటి వరకు కొనుగోళ్లు మాత్రం చేపట్టలేదని వేములవాడ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి అరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఇప్పటి వరకు ఒక క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేపట్టలేదన్నారు. ఓ వైపు వర్షాలు పడుతున్నాయి, రైతులు అందోళన చెందుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైస్ మిల్లు యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరిపి కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. కేంద్రాల ఏర్పాటుతో పాటు కొనుగోళ్లు చేపడితే బాగుటుందన్నారు. లేకుంటే బీఆర్ఎస్ ఆ ధ్వర్యంలో అందోళనలు చేపడుతామన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సుస్థిర పనులకు ప్రణాళిక ఉండాలి

బోయినపల్లి, నవంబర్ 2 : సుస్థిర పనులకు ప్రణాళిక ఉండాలని ఎంపీడీవో జయశీల అన్నారు. శనివారం బోయినపల్లి పంచాయతీ కార్యాలయంలో 2025-26 గాను ఉపాధి హామీ పనుల గుర్తింపునకు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు ఉపయోగ పడే పనులు చేపట్టాలని కోరారు. 14300 పని దినాలు, రూ. 76.40 లక్షల విలువైన పనుల కోసం స్థిరమైన పనులను గుర్తించాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీవో శ్రీధర్, ఏపీవో సబిత, కార్యదర్శి రాజశేఖర్, టీఏ మహేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్ ఉన్నారు.

కేంద్ర బృందం పర్యటన..

వీర్నపల్లి, నవంబర్ 2 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల క్షేత్ర పరిశీలనలో భాగంగా కేంద్ర బృందం సభ్యులు మండలకేంద్రంతో పాటు బంజేరులో శనివారం పర్యటించారు. ఉపాధి హామీ పనులు, సీసీరోడ్లు, నర్సరీ, ప్రకృతివనం, ఎవెన్యూ ప్లాంటేషన్, కంపోస్టు షెడ్డు పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న ఇండ్ల సంఖ్య, జాబ్‌కార్డులు, కూలీల సంఖ్య, కల్పించిన పనిదినాలు, చెల్లించిన డబ్బుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సభ్యులు ఎస్పీ సునీల్‌కుమార్, స్నేహ, ఏపీడీ నర్సింలు, డీపీఎం పద్మయ్య, సాంకేతిక సలహాదారులు అష్రద్ పాషా, ఎంపీడీవో రఘురాం, ఏపీవో శ్రీహరి, టీఏలు అనిత, గంగధర్ ఉన్నారు.

జాబ్ కార్డును పరిశీలిస్తున్న కేంద్ర బృందం

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బోయినపల్లి, నవంబర్ 2 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. శనివారం మల్లాపూర్ ప్రంచాయతీ ఎదుట డీపీఆర్వో ఆదేశాల మేరకు సంస్కృతిక కళాకారులు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రదర్శన ఇచ్చి, పాటలు పాడి నాటక ద్వారా గ్రామస్తులకు, యువతకు మంచి సందేశాన్ని ఇచ్చారు. ప్రభుత్వ సంక్షే మ పథాకాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యదర్శి మహేందర్‌రెడ్డి, సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ రాజు, కళాకారులు దేవయ్య, సంజీవ్, శిరిష ఉన్నారు.

ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

కలప పట్టివేత

కలప స్వాధీనం చేసుకున్న అధికారులు

చందుర్తి, నవంబర్ 2: అక్రమంగా నిల్వచేసిన కలపను పట్టుకొని అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు సీసీఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు తెలిపారు. మండలంలోని లింగంపేట గ్రామ శివారులోని పోలీస్ అమరవీరుల స్థూపం వెనుకాల టేకు కలపను డంపు చేసినట్లు సమాచారం మేరకు శనివారం అక్కడికి వెళ్లి పరిశీలించగా, ఎనిమిది టేకు దుంగలు లభ్యం కావడంతో అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ విషయమై బీట్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ పట్టుకున్న కలపను ఎల్లారెడ్డికి తరలించనున్నట్లు తెలిపారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 2 : జిల్లాలో నవంబర్ 19, 20 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ కోరారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల బీవైనగర్‌లోని అమృత్ లాల్ శుక్లా కార్మిక భవనంలో నవంబర్ 19, 20 తేదీల్లో జరగనున్న రాజన్నసిరిసిల్ల జిల్లా సీపీఎం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, సూరం పద్మ, సీపీఎం జిల్లా నాయకులు అన్నల్‌దాస్ గణేశ్, సిరిమల్ల సత్యం, బింగి సంపత్, గడ్డం రాజశేఖర్, జిందం కమలాకర్ పాల్గొన్నారు.

టిఫిన్ ధరలపై అసహనం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 2 : పట్టణాల్లో, నగరాల్లో లేని విధంగా కేవలం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లిలో టిఫిన్ ధరలను పెంచడంపై సోషల్ మీడియా వేదిక ద్వారా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ముడి సరుకుల ధరలు పెరిగాయంటూ మండల కేంద్రంతో పాటు గొల్లపల్లిలో హోటల్లు, టిఫిన్ సెంటర్ బంద్ పాటించాయి. గురువారం వరకు రూ. 35గా ఉన్న టిఫిన్ ధరను రూ. 40కి పెంచడంతో హైదరాబాద్ లాంటి నగరాలు, పలు పట్టణాల్లో కూడా ఇంత ధర లేదని ముడి సరుకు రెండు గ్రామాల్లోనే పెంచారా అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.

ముస్తాబాద్ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న భీరయ్య

ముస్తాబాద్, నవంబర్ 2 : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శనివారం భీరయ్య బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా గతంలో పనిచేసిన భాస్కర శర్మ వ్యక్తిగత కారణాలతో బదిలీపై వెళ్లడంతో గంభీరావుపేట ఎంపీడీవో రాజేందర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా 6 మాసాలుగా పనిచేశారు. పూర్తిస్థాయి ఎంపీడీవోను నియమించాలని స్థానికుల విన్నపంతో ఈదే కార్యాలయంలో ఎంపీవోగా పనిచేస్తున్న భీరయ్యను అధికారులు నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో బాధ్యతలు స్వీకరించారు.

దొంగిలించిన పుస్తెలు అందజేత

సిరిసిల్లా రూరల్ నవంబర్ 2 : తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని పోచమ్మ ఆలయంలో జూలై 3న చోరీ చేస